ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ | శుక్రవారం 27, నవంబర్ 2026 | పేజీలు: 4 | వెల: రూ.1



రాజ్యాంగమే మన
బలానికి మూలం

- సామాన్యులకు ఉన్నత అవకాశాలు కల్పించిన రాజ్యాంగం
- రాజ్యాంగ విలువలు యువతకు చేరాలి
- 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యం
- నిరుపేద కుటుంబం నుంచి ప్రధాని స్థాయికి..రాజ్యాంగమే కారణం
- 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు
- సంక్షేమ పథకాలతో సామాన్యులకు భరోసా
- రాజ్యాంగ సవరణలతో దేశంలో అనేక మార్పులు
- గతంలో రాజ్యాంగాన్ని బలహీనపరిచారు
- 42వ రాజ్యాంగ సవరణపై మోదీ విమర్శలు
- నక్సలిజం నిర్మూలనతో పేదలకు భరోసా
- మహిళలకు చట్టసభల్లో సముచిత ప్రాతినిధ్యం
- ప్రతిపక్షం నిర్మాణాత్మక పాత్ర పోషించాలి
- ఆలోచనల్లో ఇండియా ఫస్ట్.. ఆచరణలో కర్తవ్యం
- భవిష్యత్ తరాలకు ఉజ్వల భారత్‌ను అందించాలి

న్యూఢిల్లీ, (ప్రజాస్వరం):

భారత రాజ్యాంగం సామాన్యులకు ఉన్నత అవకాశాలను కల్పించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఒక నిరుపేద కుటుంబంలో పుట్టిన తనకు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య మిగతా 2లో..

రాజ్యాంగంపై కుట్రలను తిప్పికొడతాం

- మోదీ ప్రభుత్వంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు
- రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టీకరణ
- అన్ని వర్గాలకు సమన్యాయం కల్పించేదే రాజ్యాంగమని వ్యాఖ్య
- ప్రజలకు రక్షణ కల్పించేది రాజ్యాంగమేనని వెల్లడి
- ట్యాంక్‌బండ్ వద్ద సంవిధాన్ రక్షా ర్యాలీ నిర్వహణ
- భాష, మతం, ప్రాంతం పేరుతో బీజేపీ రాజకీయాలు చేస్తోందని ఆరోపణ
- దళిత, గిరిజన, మైనారిటీల ఓట్లు తొలగిస్తున్నారని విమర్శ
- ఓటరు జాబితాలో ఎవరుండాలో నిర్ణయించే ప్రయత్నమని వ్యాఖ్య
- ఎన్నికల సంఘం సహకరిస్తోందంటూ ఆరోపణలు
- ఇది కాంగ్రెస్ పోరాటం కాదు.. ప్రజల మనుగడ కోసం పోరాటమని ప్రకటన



హైదరాబాద్, (ప్రజాస్వరం):

రాజ్యాంగాన్ని బలహీనపరిచేందుకు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు. రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను తిప్పికొడతామని స్పష్టం చేశారు. దేశంలోని అన్ని వర్గాలకు సమన్యాయం కల్పించడంతోపాటు ప్రజల హక్కులకు రక్షణ కల్పించేది రాజ్యాంగమేనని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యతని పిలుపునిచ్చారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా గురువారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించిన సంవిధాన్ రక్షా ర్యాలీలో మిగతా 2లో..

ఐటీ కంపెనీల పనివేళలు మార్చాలి

- సైబరాబాద్ ట్రాఫిక్ కష్టాలకు పరిష్కారాలపై డీజీపీ సీవీ ఆనంద్ సూచనలు
- అన్ని కార్యాలయాలకూ ఒకే పనివేళలు ఉండటంతో రద్దీ పెరుగుతోంది
- ఐటీ సంస్థల పని సమయాల్లో మార్పులు అవసరమని వెల్లడి
- వర్షం పడితే గంటల తరబడి నిలిచిపోతున్న వాహనాలు
- వీధుల అనుసంధానంలో లోపాలే ప్రధాన సమస్య
- వన్‌వే లూప్‌లు, ఫ్రీ లెఫ్ట్‌లు, యూటర్న్‌ల ఏర్పాటుకు సూచన
- ఐటీ ఉద్యోగుల కోసం ప్రత్యేక క్యారేజ్ వే ప్రతిపాదన
- కౌంటర్ ఫ్లో బస్ లేన్ ప్రయోగం చేపట్టాలని పిలుపు
- మెట్రో, ఎంఎంటీఎస్, ఆర్టీసీ సేవలు మెరుగుపడాలని సూచన



2

వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఓడిపోవడం ఖాయం


- రేవంత్‌రెడ్డి ఓటమి ఖాయం: ఈటల
- కాంగ్రెస్‌కు మళ్లీ అధికారం కష్టమే
- భ్రమల్లో సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రజా సమస్యలను విస్మరించిన ప్రభుత్వం
- కేసీఆర్ అవినీతిపై చర్యలేవీ?
- ప్రకటనలు కాదు.. సమస్యలు పరిష్కరించాలి



హైదరాబాద్, (ప్రజాస్వరం):

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భ్రమల్లో బతుకుతున్నారని, రాబోయే ఎన్నికల్లో ఆయన పంద శాతం ఓడిపోవడం ఖాయమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. ఈరోజు కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో పర్యటించిన ఆయన పలు స్థానిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, మిగతా 2లో..

సాగర్ జలాల విడుదలతో ఉద్రిక్తత



- కుడి కాలువ నుంచి ఏపీ 15 వేల క్యూసెక్కుల నీటి విడుదల
- ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండానే నీటిని వదిలిన అధికారులు
- దీనికి పోటీగా ఎడమ కాలువ నుంచి తెలంగాణ నీటి విడుదల
- తెలంగాణ కూడా 15 వేల క్యూసెక్కుల నీటిని వదలడంతో ఉత్కంఠ
- రెండు రాష్ట్రాల మధ్య మరోసారి జల వివాదం
- సాగర్ నీటి విడుదలతో పెరుగుతున్న ఉద్రిక్తతలు
- ఇప్పటికే పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుపై వివాదం
- కొనసాగుతున్న రెండు రాష్ట్రాల మధ్య విభేదాలు
- తాజా పరిణామంతో చర్చనీయాంశంగా మారిన సాగర్ జలాల వ్యవహారం

హైదరాబాద్, (ప్రజాస్వరం):

నాగార్జునసాగర్ జలాల విడుదల విషయంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉద్రిక్తత నెలకొంది. నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ఆంధ్రప్రదేశ్ అధికారులు 15 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. దీనికి పోటీగా తెలంగాణ అధికారులు కూడా ఎడమ కాలువ ద్వారా 15 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. రెండు రాష్ట్రాలు పోటాపోటీగా నీటిని వదలడంతో సాగర్ పరిసరాల్లో పరిస్థితి చర్చనీయాంశంగా మారింది.

ముందస్తు సమాచారం లేకుండానే ఏపీ విడుదల

నాగార్జునసాగర్ కుడి కాలువ నుంచి ఆంధ్రప్రదేశ్ అధికారులు 15 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ విడుదలకు సంబంధించి తెలంగాణ అధికారులకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని తెలుస్తోంది. దీంతో తెలంగాణ అధికారులు కూడా స్పందించారు. ఎడమ కాలువ ద్వారా 15 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఒక రాష్ట్రం నీటిని విడుదల చేసిన వెంటనే మరో రాష్ట్రం కూడా అదే పరిమాణంలో నీటిని వదలడంతో రెండు వైపులా జలాల విడుదలపై ఉత్కంఠ నెలకొంది.

ఇప్పటికే పల్నాడు ప్రాజెక్టుపై వివాదం

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఇప్పటికే పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు విషయంలో వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో నాగార్జునసాగర్ నుంచి మిగతా 2లో..



- దర్వేశిపురం ఆలయానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తాం
- రేణుకా ఎల్లమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం
- నిత్యం వేలాది మంది భక్తుల రాక
- భక్తుల సౌకర్యాలకు ప్రత్యేక ఏర్పాట్లు
- ఐదు ఎకరాల్లో హరిత హోటల్ నిర్మాణం
- అక్కడే అతిథి గృహం ఏర్పాటు చేస్తాం
- మైలసముద్ర ప్రాంతానికి పర్యాటక శోభ
- పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక
- నల్గొండ జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచుతాం
- రాష్ట్రంలో సురక్షిత రహదారుల అభివృద్ధికి కృషి

నల్గొండను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

నల్గొండ, (ప్రజాస్వరం):

నల్గొండ జిల్లాను అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలపడమే లక్ష్యమని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయాన్ని కేంద్రంగా చేసుకుని పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఐదు ఎకరాల్లో హరిత హోటల్, అతిథి గృహాన్ని నిర్మిస్తామని వెల్లడించారు. మైలసముద్ర ప్రాంతాన్ని కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురువారం నల్గొండ జిల్లాలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయం గొప్ప ఆధ్యాత్మిక ప్రాంతమని పేర్కొన్నారు. ఈ ఆలయానికి నిత్యం వేలాది మంది భక్తులు వస్తుంటారని తెలిపారు. భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంపై మిగతా 2లో..



టాటా సన్స్ ఛైర్మన్ నియామకంపై
ట్రస్టుల పిటిషన్

- టాటా గ్రూప్‌లో ముదురుతున్న వివాదం
- చంద్రశేఖరన్ పునర్నియామకంపై అభ్యంతరం
- బాంబే హైకోర్టును ఆశ్రయించిన రెండు ట్రస్టులు
- ఐదేళ్ల పదవీకాలాన్ని సవాలు చేస్తూ పిటిషన్
- రూ.65 కోట్ల పరిహారం చెల్లించాలని డిమాండ్
- 18 శాతం వార్షిక వడ్డీతో చెల్లించాలని వినతి
- నియామక తీర్మానం చెల్లదంటూ వాదన
- ఓటింగ్ నిబంధనల ఉల్లంఘన జరిగిందని ఆరోపణ
- నవంబర్ 30 బోర్డు సమావేశంపై పిటిషన్ ప్రభావం
- శుక్రవారం విచారణకు వచ్చే అవకాశం

2



2

కార్తీక దీపం వివాదంలో
మరో మలుపు

- ఆలయ అధికారుల ప్రకటనపై పూజారుల అభ్యంతరం
- తమను సంప్రదించకుండానే పేర్లు వాడారని ఆరోపణ
- ప్రకటనతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టీకరణ
- దీపతూన్ వద్ద దీపం వెలిగింపుపై వివాదం
- అధికారులకు ఎలాంటి లేఖ పంపలేదని వెల్లడి
- సుప్రీంకోర్టు ఆదేశాలపై అభిప్రాయం చెప్పలేదని ప్రకటన
- మీడియా ద్వారానే విషయం తెలిసిందని వ్యాఖ్య
- గత ఉత్తరప్రత్యుత్తరాలకు ప్రస్తుత వివాదానికి సంబంధం లేదని స్పష్టీకరణ
- ఆగమ శాస్త్ర నియమాల ప్రస్తావనపై అభ్యంతరం
- మదురైలో మరోసారి చర్చనీయాంశంగా మారిన వివాదం

రాజ్యాంగం పై కుట్రలను తిప్పికొడతాం

మొదటిపేజీ తరువాయి

ఆయన పాల్గొన్నారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడారు. రాజ్యాంగం వల్లే దేశ ప్రజలకు పాలకులను ఎన్నుకునే హక్కు లభించిందని రేవంత్‌రెడ్డి అన్నారు. పరిపాలనను ప్రజల చేతుల్లో పెట్టిన ఘనత రాజ్యాంగానిదేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉండాలని, కులం, మతం, భాష, ప్రాంతం ఆధారంగా ఎలాంటి వివక్ష ఉండకూడదనే సూత్రాలను రాజ్యాంగం నిర్దేశించిందన్నారు. అలాంటి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ప్రస్తుతం మరింత పెరిగిందని చెప్పారు.

అహింసా మార్గంలో స్వాతంత్ర్యం

దేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. అహింసా మార్గంలోనే స్వాతంత్ర్యం సాధించవచ్చని, ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టవచ్చని కాంగ్రెస్ నిరూపించిందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలందరినీ ఏకం చేసిన చరిత్ర ఆ పార్టీదని పేర్కొన్నారు. ప్రస్తుతం కొన్ని పార్టీలు రాజ్యాంగంపై దాడి చేస్తున్నాయని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రజలు గుర్తించాలని అన్నారు.

పేదల ఓటుహక్కును హరించే కుట్ర

దేశంలోని పేదలు, అణగారిన వర్గాలకు ఓటు హక్కు ఉండకూడదన్నదే బీజేపీ కుట్ర అని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. భాష, మతం, ప్రాంతం పేరుతో ఆ పార్టీ రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. దళితులు, గిరిజనులు, మైనారిటీల ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపణలు చేశారు. ఓటరు జాబితాలో ఎవరి పేర్లు ఉండాలి? ఎవరి పేర్లు ఉండకూడదు? అనే విషయాలను తామే నిర్ణయించాలన్న ధోరణితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల వ్యవహారంలో బీజేపీకి ఎన్నికల సంఘం సహకరిస్తోందని ముఖ్యమంత్రి ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమైన హక్కు అని, ఆ హక్కును ఎవరూ హరించకూడదని అన్నారు. పేదలు, అణగారిన వర్గాలు తమకు నచ్చిన పాలకులను ఎన్నుకునే స్వేచ్ఛను కోల్పోతే ప్రజాస్వామ్యానికి అర్థం ఉండదని వ్యాఖ్యానించారు.

అధికారాన్ని శాశ్వతం చేసుకోవాలనే ప్రయత్నం

అధికారాన్ని శాశ్వతం చేసుకోవాలనే ఉద్దేశంతో బీజేపీ కుట్రలు చేస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజాస్వామ్యంలో అధికారం ప్రజలు ఇచ్చే తీర్పుపైనే ఆధారపడి ఉంటుందని, దానిని ఏ ఒక్క పార్టీ సొంతం చేసుకోలేదని అన్నారు. రాజ్యాంగం కల్పించిన వ్యవస్థలను, ప్రజల హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్‌గాంధీ పోరాటం చేస్తున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ పోరాటాన్ని కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన రాజకీయ కార్యక్రమంగా చూడకూడదన్నారు. దేశంలోని పేదలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు సహా అన్ని వర్గాల ప్రజల హక్కులు, జీవన మనుగడకు సంబంధించిన పోరాటమని స్పష్టం చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడానికి ప్రజలంతా ఐక్యంగా ముందుకు రావాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.



ఐటీ కంపెనీల పనివేళలు మార్చాలి

- **సైబరాబాద్ ట్రాఫిక్ కష్టాలకు పరిష్కారాలపై డీజీపీ సీవీ ఆనంద్ సూచనలు**
- **అన్ని కార్యాలయాలకూ ఒకే పనివేళలు ఉండటంతో రద్దీ పెరుగుతోంది**
- **ఐటీ సంస్థల పని సమయాల్లో మార్పులు అవసరమని వెల్లడి**
- **వర్షం పడితే గంటల తరబడి నిలిచిపోతున్న వాహనాలు**
- **వీధుల అనుసంధానంలో లోపాలే ప్రధాన సమస్య**
- **వన్‌వే లూప్‌లు, ఫ్రీ లెఫ్ట్‌లు, యూటర్న్‌ల ఏర్పాటుకు సూచన**
- **ఐటీ ఉద్యోగుల కోసం ప్రత్యేక క్యారేజ్ వే ప్రతిపాదన**
- **కౌంటర్ ఫ్లో బస్ లేన్ ప్రయోగం చేపట్టాలని పిలుపు**
- **మెట్రో, ఎంఎంటీఎస్, ఆర్టీసీ సేవలు మెరుగుపడాలని సూచన**

హైదరాబాద్, (ప్రజాస్వరం):

సైబరాబాద్‌లో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలంటే ఐటీ కంపెనీల పనివేళల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. అన్ని కార్యాలయాలూ ఒకే సమయంలో ప్రారంభమై, ఒకే సమయంలో ముగుస్తుండటంతో రహదారులపై తీవ్ర రద్దీ ఏర్పడుతోందని తెలిపారు. వాహనాల రద్దీని తగ్గించేందుకు పనివేళల మార్పుతోపాటు రహదారుల అనుసంధానం, ప్రజా రవాణా వ్యవస్థను మెరుగుపరచాలని సూచించారు. గురువారం నిర్వహించిన 'సైబరాబాద్ మూవ్స్ ఇన్ 2026' సదస్సులో ఆయన మాట్లాడారు.

సైబరాబాద్‌లో వీధుల అనుసంధానం సరిగా లేదని, వర్షం పడితే ప్రయాణికులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుపోతున్నారని డీజీపీ వివరించారు. జూబ్లీహిల్స్, కేబీఆర్ పార్క్ పరిసరాల్లో ఉన్న తరహాలో వన్‌వే లూప్‌లు, ఫ్రీ లెఫ్ట్‌లు, యూటర్న్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారులపై వాహనాల ప్రవాహాన్ని క్రమబద్ధీకరించేందుకు ఇలాంటి మార్పులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

ప్రత్యేక మార్గాలు.. కొత్త ప్రయోగాలు

ఐటీ ఉద్యోగుల రాకపోకల కోసం ప్రత్యేక క్యారేజ్ వే ఏర్పాటు చేయాలని సీవీ ఆనంద్ సూచించారు. కౌంటర్ ఫ్లో బస్ లేన్ వంటి వినూత్న ప్రయోగాలను కూడా పరిశీలించాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనల్లో మార్పులు చేసినప్పుడు తొలి రెండు, మూడు రోజులు విమర్శలు రావచ్చని, వాటికి పోలీసులు భయపడకుండా ధైర్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు.

మియాపూర్ ప్రాంతంలో రహదారుల విస్తరణ చేపట్టాలని, ఐటీ కంపెనీల భాగస్వామ్యంతో ఫ్లైఓవర్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని తెలిపారు. సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ద్వారా 10 లక్షల మంది ఐటీ ఉద్యోగులకు ప్రజా రవాణా వినియోగంపై అవగాహన కల్పించాలని చెప్పారు.

ప్రజా రవాణాతోనే శాశ్వత పరిష్కారం

సైబరాబాద్‌లో పరిమిత ప్రాంతంలోనే 10 లక్షల మంది ఉద్యోగులు, నివాస ప్రాంతాలు కలిసిపోవడంతో ట్రాఫిక్ రద్దీ విపరీతంగా పెరిగిందని డీజీపీ పేర్కొన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించాలంటే మెట్రో రైలు విస్తరణ, ఎంఎంటీఎస్, ఆర్టీసీ బస్సు సేవలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా రవాణా వ్యవస్థ అందుబాటులోకి వస్తే వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు.

టీహబ్‌లో ఈ సదస్సు నిర్వహించడం వినూత్న ఆలోచనలకు వేదిక కల్పించినట్లయిందని సీవీ ఆనంద్ అన్నారు. ప్రభుత్వ శాఖలు, ఐటీ సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తే సైబరాబాద్‌ను మరింత సుందరంగా తీర్చిదిద్దవచ్చని పేర్కొన్నారు.

రాజ్యాంగమే మన బలానికి మూలం

మొదటిపేజీ తరువాయి

దేశానికి సేవ చేసే అవకాశం కల్పించిందే రాజ్యాంగ గొప్పతనమని అన్నారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు సందేశమిస్తూ.. రాజ్యాంగ విలువలు ప్రజల జీవితాల్లో ప్రతిఫలించాలని, ముఖ్యంగా యువతతో వాటికి అనుబంధం మరింత బలపడాలని ఆకాంక్షించారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనకు 'ఆలోచనలో ఇండియా ఫస్ట్.. ఆచరణలో కర్తవ్య పాలన' అనే సూత్రాలు మార్గదర్శకంగా ఉండాలని పిలుపునిచ్చారు.

1949 నవంబరు 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన రోజును గుర్తుచేసుకుంటూ డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్‌తోపాటు రాజ్యాంగ నిర్మాణంలో పాలుపంచుకున్న సభ్యులందరికీ నివాళులర్పిస్తున్నట్లు మోదీ తెలిపారు. భారతదేశ సుసంపన్న సంప్రదాయాలు, నాగరికత, జ్ఞాన సంపద నుంచి స్ఫూర్తి పొంది ఆధునిక రాజ్యాంగాన్ని రూపొందించడంలో వారి గొప్పతనం ఉందన్నారు. అనేక మతాలు, భాషలు, ఆచారాలు, ఆలోచనా సంప్రదాయాలు కలిగిన దేశంలో రాజ్యాంగం పార్లమెంటు, న్యాయస్థానాలకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లోనూ ప్రతిధ్వనించాలని పేర్కొన్నారు. అందుకే నవంబరు 26ను రాజ్యాంగ దినోత్సవంగా జరపాలని తమ ప్రభుత్వం దశాబ్దం క్రితం నిర్ణయించిందని వివరించారు.

తన బాల్యాన్ని, నిరాడంబర కుటుంబ పరిస్థితులను, అప్పటి కష్టాలను గుర్తుచేసుకున్నప్పుడల్లా రాజ్యాంగంపై కృతజ్ఞతాభావం మరింత పెరుగుతుందని మోదీ పేర్కొన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించిన తనకు దేశానికి సేవ చేసే బాధ్యత దక్కడం రాజ్యాంగం కల్పించిన అవకాశాలకు నిదర్శనమన్నారు. ఒక వ్యక్తి పుట్టిన పరిస్థితులు అతడి భవిష్యత్తుకు హద్దులు నిర్ణయించలేవనే భరోసాను రాజ్యాంగం కల్పిస్తోందని చెప్పారు.

ప్రపంచ బ్యాంకు తాజా నివేదిక ప్రకారం దాదాపు 50 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు. తరతరాలుగా పేదరికాన్ని ఎదుర్కొన్న కుటుంబాలు ఇప్పుడు తమ పిల్లలకు మెరుగైన భవిష్యత్తును అందించాలనే కలలు కంటున్నాయని తెలిపారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా పూరిగుడిసెల్లో నివసించే కుటుంబాలకు పక్కా ఇళ్లు అందడం.. ప్రతి ఒక్కరికీ గౌరవంగా జీవించే హక్కును కల్పించాలనే రాజ్యాంగ వాగ్దానానికి నిదర్శనమన్నారు.

ఉజ్వల యోజనతో మహిళలు పొగతో నిండిన వంటగది కష్టాల నుంచి బయటపడుతున్నారని, ఆయుష్మాన్ భారత్ పథకం పేద కుటుంబాలకు ఆర్థిక భారం లేకుండా వైద్య సేవలు అందిస్తోందని వివరించారు. ముద్ర, పీఎంస్వనిధి పథకాల ద్వారా చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారులకు పూచీకత్తు లేకుండా రుణాలు అందుతున్నాయని తెలిపారు. యూపీఐ వంటి డిజిటల్ సాంకేతికతలు సామాన్యులకు చేరువ కావడం సమ్మిళిత అభివృద్ధికి ఉదాహరణగా పేర్కొన్నారు.

రాజ్యాంగ సవరణలతో మార్పులు

రాజ్యాంగ దార్శనికత దేశంలో అనేక మార్పులకు దారితీసిందని మోదీ అన్నారు. వస్తు సేవల పన్ను (జీఎస్టీ) అమలుకు 101వ రాజ్యాంగ సవరణ నాంది పలికిందని తెలిపారు. 102వ సవరణ ద్వారా జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించామని, 103వ సవరణతో ఆర్థికంగా బలహీన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించామని పేర్కొన్నారు. వలసపాలన కాలం నాటి శిక్షాస్మృతి స్థానంలో భారతీయ న్యాయసంహితను తీసుకొచ్చి నేర న్యాయ వ్యవస్థలో మార్పులు చేపట్టినట్లు వివరించారు.

రాజ్యాంగాన్ని బలహీనపరిచిన సందర్భాలు

రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్నవారే గతంలో దాన్ని బలహీనపరిచిన సందర్భాలు ఉన్నాయని మోదీ విమర్శించారు. 1951లో చేసిన తొలి రాజ్యాంగ సవరణకు 75 ఏళ్లు, అత్యవసర పరిస్థితి సమయంలో తీసుకొచ్చిన 42వ సవరణకు 50 ఏళ్లు పూర్తయ్యాయని గుర్తుచేశారు. 42వ సవరణ న్యాయ సమీక్ష పరిధిని కుదించి, రాజ్యాంగ సంస్థల మధ్య అధికార సమతౌల్యాన్ని మార్చిందని ఆరోపించారు. అధికార దాహంతో కూడిన నాయకత్వం ఎలాంటి చర్యలకు పాల్పడగలదో తెలుసుకోవాలంటే 38వ, 39వ సవరణలను యువత అధ్యయనం చేయాలని సూచించారు.

ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను తొలగించేందుకు 356వ అధికరణను పదేపదే దుర్వినియోగం చేయడం రాజ్యాంగ చరిత్రలో ఆందోళనకరమైన అంశమని అన్నారు. ఒక పార్టీ దాదాపు వందసార్లు ఈ అధికరణను ప్రయోగించిందని విమర్శించారు. జమ్మూ కశ్మీర్‌లో రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమలుకాకుండా 370, 35ఏ అధికరణలు ఏడు దశాబ్దాలకు పైగా అడ్డుకున్నాయని పేర్కొన్నారు. 2019లో ఈ పరిస్థితిని సరిదిద్దినట్లు తెలిపారు.

నక్సలిజంపై వ్యాఖ్యలు

ఈ ఏడాది నక్సలిజాన్ని విజయవంతంగా నిర్మూలించడం ఆనందదాయకమని మోదీ పేర్కొన్నారు. పేదలు ఇప్పుడు భయం లేకుండా తమ రాజ్యాంగ హక్కులను వినియోగించుకోగలుగుతున్నారని అన్నారు. ప్రస్తుతం 'దిమాగీ నక్సల్స్' మాత్రమే మిగిలారని వ్యాఖ్యానించారు. వారు వాస్తవాలకు దూరంగా ఉంటూ దేశ అభివృద్ధికి ఆటంకం కలిగించేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.

మహిళల ప్రాతినిధ్యంపై విమర్శలు

రాజ్యాంగ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన మహిళలను గుర్తించాల్సిన అవసరం ఉందని మోదీ అన్నారు. ఓబీసీ రిజర్వేషన్లను తగ్గించి, ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపక్షంలోని అతిపెద్ద పార్టీ కోరుకోవడం దిగ్భ్రాంతికరమని వ్యాఖ్యానించారు. రాజ్యాంగ నిర్మాతలు, ముఖ్యంగా అంబేడ్కర్ దీనికి వ్యతిరేకమని పేర్కొన్నారు. చట్టసభల్లో మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించే ఉద్దేశంతో తీసుకొచ్చిన చట్టం ఆమోదం పొందకుండా ప్రతిపక్ష పార్టీ అడ్డుకుందని ఆరోపించారు. భారత మహిళలకు న్యాయం జరగకుండా ఏ శక్తీ అడ్డుకోలేదని హామీ ఇచ్చారు.

ప్రతిపక్షంపై విమర్శలు

రాజ్యాంగబద్ధ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షానికి స్పష్టమైన పాత్ర ఉందని మోదీ అన్నారు. అయితే ప్రధాన ప్రతిపక్ష పార్టీ తన బాధ్యతను నిర్వర్తించకుండా, ప్రజాస్వామ్య ప్రక్రియలకు ఆటంకం కలిగిస్తోందని విమర్శించారు. ప్రతిపక్షం కేవలం వ్యతిరేకతకే పరిమితం కాకుండా నిర్మాణాత్మక పాత్ర పోషించాలని సూచించారు. 2047 నాటికి వికసిత భారత్ సాధన కోసం దేశం నిర్ణయాత్మక మలుపులో ఉందని మోదీ పేర్కొన్నారు. ఈ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఆలోచనల్లో దేశానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ఆచరణలో కర్తవ్యానికి పెద్దపీట వేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని దేశ బలానికి మూలంగా చేసుకుని భవిష్యత్ తరాలకు ఉజ్వలమైన భారతదేశాన్ని అందించాలని ఆకాంక్షించారు.

నల్గొండను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

మొదటిపేజీ తరువాయి

ఇందులో భాగంగా ఐదు ఎకరాల స్థలంలో హరిత హోటల్, అతిథి గృహం నిర్మించనున్నట్లు వివరించారు. ఈ ఏర్పాట్లతో ఆలయానికి వచ్చే భక్తులకు వసతి సౌకర్యాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దర్వేశిపురం ఆలయాన్ని పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయడంతో పాటు పరిసర ప్రాంతాలకు కూడా గుర్తింపు తీసుకొస్తామని చెప్పారు.

మైలసముద్ర ప్రాంతాన్ని పర్యాటక సర్క్యూట్‌లో భాగంగా తీర్చిదిద్దుతామని మంత్రి వెల్లడించారు. ఈ ప్రాంతంలోని పర్యాటక అవకాశాలను వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు. పర్యాటక అభివృద్ధి ద్వారా స్థానిక ప్రాంతాలకు మరింత గుర్తింపు రావడంతో పాటు ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

నల్గొండ జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తానని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో దేశంలోనే అత్యుత్తమ సురక్షిత రహదారులను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని చెప్పారు.

ఎంపీడీవో కార్యాలయంలో ఆపరేటర్ల కొరత.. ప్రజలకు తప్పని ఇబ్బందులు...

- **ఇందిరమ్మ బీమా నమోదు విధుల్లోకి సిబ్బంది..**

ప్రజాస్వరం, ఇల్లంతకుంట

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ కారణంగా ఇల్లంతకుంట మండల ప్రజా పరిషత్ (ఎంపీడీవో) కార్యాలయంలో ఆపరేటర్ల కొరత ఏర్పడింది. దీంతో వివిధ ధృవపత్రాలు, ఇతర ఆన్‌లైన్ సేవల కోసం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ప్రస్తుతం ఇందిరమ్మ బీమా పథకం దరఖాస్తుల నమోదు కోసం ఎంపీడీవో కార్యాలయంలో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేక విధులు కేటాయించారు. ఫలితంగా, కార్యాలయంలో ఆపరేటర్లు అందుబాటులో లేక రోజువారీ ఆన్‌లైన్ పనులు నిలిచిపోయాయి. దూర ప్రాంతాల నుండి వ్యయప్రయాసలకోర్చి మండల కేంద్రానికి వస్తున్న సామాన్య ప్రజలు, ఆపరేటర్లు లేకపోవడంతో నిరాశతో వెనుదిరగాల్సి వస్తోంది.

ప్రభుత్వ పథకాల అమలుతో పాటు కార్యాలయ రోజువారీ కార్యకలాపాలకు ఆటంకం కలగకుండా అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రజల సౌకర్యార్థం కనీసం ఒక్క ఆపరేటర్‌నైనా ఎంపీడీవో కార్యాలయంలో నిరంతరం అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



సాగర్ జలాల విడుదలతో ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి

నీటి విడుదలకు సంబంధించిన తాజా పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. రెండు రాష్ట్రాల అధికారులు తీసుకుంటున్న నిర్ణయాలు మరోసారి జల వివాదాన్ని తెరపైకి తీసుకొచ్చాయి. సాగర్ కుడి, ఎడమ కాలువల నుంచి ఏకకాలంలో నీటి విడుదల జరగడం చర్చనీయాంశంగా మారింది.



టాటా సన్స్ ఛైర్మన్ నియామకంపై ట్రస్టుల పిటిషన్

- **టాటా గ్రూప్‌లో ముదురుతున్న వివాదం**
- **చంద్రశేఖరన్ పునర్నియామకంపై అభ్యంతరం**
- **బాంబే హైకోర్టును ఆశ్రయించిన రెండు ట్రస్టులు**
- **ఐదేళ్ల పదవీకాలాన్ని సవాలు చేస్తూ పిటిషన్**
- **రూ.65 కోట్ల పరిహారం చెల్లించాలని డిమాండ్**
- **18 శాతం వార్షిక వడ్డీతో చెల్లించాలని వినతి**
- **నియామక తీర్మానం చెల్లదంటూ వాదన**
- **ఓటింగ్ నిబంధనల ఉల్లంఘన జరిగిందని ఆరోపణ**
- **నవంబర్ 30 బోర్డు సమావేశంపై పిటిషన్ ప్రభావం**
- **శుక్రవారం విచారణకు వచ్చే అవకాశం**

నేషనల్‌బ్యూరో, (ప్రజాస్వరం):

టాటా సన్స్ ఛైర్మన్‌గా ఎన్. చంద్రశేఖరన్ పునర్నియామకంపై వివాదం న్యాయస్థానానికి చేరింది. మరో ఐదేళ్లపాటు ఆయనను ఆ పదవిలో కొనసాగించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ (ఎస్‌డీటీటీ), ఆర్‌డీ టాటా ట్రస్ట్ (ఆర్‌డీటీటీ) గురువారం బాంబే హైకోర్టును ఆశ్రయించాయి. ఈ వ్యవహారంలో తమకు జరిగిన నష్టానికి పరిహారంగా ఎస్‌డీటీటీ రూ.50 కోట్లు, ఆర్‌డీటీటీ రూ.15 కోట్లు చెల్లించాలని కోరాయి. ఈ మొత్తాలపై ఏటా 18 శాతం వడ్డీ కూడా ఇవ్వాలని పిటిషన్లలో విజ్ఞప్తి చేశాయి.టాటా సన్స్ బోర్డు సెప్టెంబర్ 17న చంద్రశేఖరన్‌ను మరో ఐదేళ్లపాటు ఛైర్మన్‌గా కొనసాగించేందుకు తీర్మానం ఆమోదించింది. అయితే, కంపెనీ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ (ఏఓఏ)లోని 121వ నిబంధన ప్రకారం ఈ నిర్ణయానికి అవసరమైన అనుకూల ఓట్లు లభించలేదని టాటా ట్రస్టులు వాదిస్తున్నాయి. అందువల్ల పునర్నియామక తీర్మానం చెల్లదని పిటిషన్‌లో పేర్కొన్నాయి.ఈ పిటిషన్లపై సింగిల్ బెంచ్ శుక్రవారం విచారణ చేపట్టే అవకాశం ఉంది. నవంబర్ 30న జరగనున్న టాటా సన్స్ బోర్డు సమావేశంలో ఛైర్మన్ హోదాలో చంద్రశేఖరన్ తన ఓటు హక్కును వినియోగించుకోకుండా అడ్డుకోవడమే పిటిషన్ల వెనుక ఉద్దేశంగా తెలుస్తోంది.

వివాదానికి కారణమిదీ

నోయల్ టాటా నేతృత్వంలోని టాటా ట్రస్టులకు టాటా సన్స్‌లో 66 శాతం వాటా ఉంది. టాటా సన్స్ ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌లోని నిబంధనల ప్రకారం బోర్డులోని ఇద్దరు నామినీ డైరెక్టర్లు అనుకూలంగా ఓటు వేస్తేనే ఛైర్మన్ నియామకం సాధ్యమవుతుందని ట్రస్టులు చెబుతున్నాయి.

అయితే, చంద్రశేఖరన్ పునర్నియామకంపై జరిగిన ఓటింగ్‌లో టాటా ట్రస్టుల నామినీ డైరెక్టర్ నోయల్ టాటా వ్యతిరేకంగా ఓటు వేయగా, మరో నామినీ డైరెక్టర్ వేణు శ్రీనివాసన్ అనుకూలంగా ఓటు వేశారు. ఇద్దరు నామినీ డైరెక్టర్ల మద్దతు లభించనందున పునర్నియామకానికి అవసరమైన నిబంధన నెరవేరలేదన్నది టాటా ట్రస్టుల వాదన.

సెప్టెంబర్ 17న తీర్మానం ఆమోదించిన తర్వాత టాటా సన్స్‌కు ఈ అంశంపై రెండు ట్రస్టులు లేఖలు రాశాయి. అయితే, వాటికి సంస్థ నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని నిర్ణయించాయి. ఈ మేరకు బుధవారం రాత్రి పిటిషన్లు దాఖలు చేయాలని తీర్మానించి, గురువారం బాంబే హైకోర్టులో పిటిషన్లు వేశాయి.

ఈ పునర్నియామకం చెల్లుబాటుపై కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. నవంబర్ 30న జరగనున్న బోర్డు సమావేశానికి ముందు విచారణ జరగనుండటంతో కోర్టు ఆదేశాలపై ఉత్కంఠ నెలకొంది.

కార్తీక దీపం వివాదంలో మరో మలుపు

- **ఆలయ అధికారుల ప్రకటనపై పూజారుల అభ్యంతరం**
- **తమను సంప్రదించకుండానే పేర్లు వాడారని ఆరోపణ**
- **ప్రకటనతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టీకరణ**
- **దీపతూన్ వద్ద దీపం వెలిగింపుపై వివాదం**
- **అధికారులకు ఎలాంటి లేఖ పంపలేదని వెల్లడి**
- **సుప్రీంకోర్టు ఆదేశాలపై అభిప్రాయం చెప్పలేదని ప్రకటన**
- **మీడియా ద్వారానే విషయం తెలిసిందని వ్యాఖ్య**
- **గత ఉత్తరప్రత్యుత్తరాలకు ప్రస్తుత వివాదానికి సంబంధం లేదని స్పష్టీకరణ**
- **ఆగమ శాస్త్ర నియమాల ప్రస్తావనపై అభ్యంతరం**
- **మదురైలో మరోసారి చర్చనీయాంశంగా మారిన వివాదం**

మదురై, (ప్రజాస్వరం):

మదురైలోని తిరుపరంకుండ్రం కొండపై కార్తీక దీపం వెలిగించే వివాదం మరో మలుపు తిరిగింది. ఆలయ అధికారులు విడుదల చేసిన ప్రకటనతో తమకు ఎలాంటి సంబంధం లేదని ఆలయ పూజారులు స్పష్టం చేశారు. తమను సంప్రదించకుండానే ప్రకటనలో తమ పేర్లను ప్రస్తావించారని ఆరోపించారు. దీపతూన్ వద్ద కార్తీక దీపం వెలిగించే అంశంపై తాము ఎలాంటి అభిప్రాయాన్ని అధికారులకు తెలియజేయలేదని వెల్లడించారు. దీంతో ఇప్పటికే వివాదాస్పదంగా మారిన ఈ అంశంపై కొత్త చర్చ మొదలైంది.

తమ పేర్లతో ప్రకటన ఎలా?

తిరుపరంకుండ్రం కొండపై దీపతూన్ వద్ద కార్తీక దీపం వెలిగించే అంశానికి సంబంధించి డిప్యూటీ కమిషనర్, ఆలయ బోర్డు సభ్యులకు తాము ఎలాంటి లేఖ పంపలేదని పూజారులు తెలిపారు. అధికారులు తమ పేర్లను ప్రస్తావిస్తూ విడుదల చేసిన ప్రకటనపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తమను ఎవరూ సంప్రదించలేదని, తమ అభిప్రాయాలను కూడా తీసుకోలేదని పేర్కొన్నారు. ఆలయ అధికారులు విడుదల చేసిన ప్రకటన గురించి మీడియా ద్వారానే తెలుసుకున్నామని వెల్లడించారు.

సుప్రీంకోర్టు ఆదేశాలపై అభిప్రాయం చెప్పలేదు

నవంబరు 20న జారీ అయిన సుప్రీంకోర్టు ఆదేశాలపై కూడా తాము ఆలయ అధికారులకు ఎలాంటి అభిప్రాయాన్ని తెలియజేయలేదని పూజారులు స్పష్టం చేశారు. దీపతూన్ వద్ద దీపం వెలిగించే విషయంలో తమ వైఖరిని అధికారులకు తెలియజేసినట్లు వస్తున్న సమాచారం అవాస్తవమని పేర్కొన్నారు. తమ ప్రమేయం లేకుండానే పేర్లను ఉపయోగించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

పాత ఉత్తరప్రత్యుత్తరాలకు సంబంధం లేదు

ఉచ్చిపిళ్లైయార్ ఆలయం వద్ద కార్తీక దీపం వెలిగించే అంశంపై గతంలో ఆలయ అధికారులతో జరిపిన ఉత్తరప్రత్యుత్తరాలను కూడా పూజారులు ప్రస్తావించారు. అయితే ఆ ఉత్తరప్రత్యుత్తరాలకు ప్రస్తుత దీపతూన్ వివాదానికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. పాత లేఖలను ప్రస్తుత అంశానికి ముడిపెట్టడం సరికాదని అభిప్రాయపడ్డారు.మరోవైపు, మతపరమైన సంప్రదాయాలు, ఆగమ శాస్త్ర నియమాలు, ఆలయ పూజారుల అభిప్రాయాలను ప్రస్తావిస్తూ ఉచ్చిపిళ్లైయార్ ఆలయం వద్ద దీపం వెలిగించనున్నట్లు ఆలయ అధికారులు ప్రకటన విడుదల చేశారు. అయితే ఆ ప్రకటనలో పేర్కొన్న పూజారుల అభిప్రాయాలకు తమకు సంబంధం లేదని వారు స్పష్టం చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీంతో తిరుపరంకుండ్రం కొండపై కార్తీక దీపం వెలిగింపు అంశం మరింత చర్చనీయాంశంగా మారింది.

వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఓడిపోవడం ఖాయం

మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్‌రెడ్డి తీరుపై తీవ్ర విమర్శలు చేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి రాబోయే ఎన్నికల్లో 90 శాతం సీట్లు వస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి భ్రమపడుతున్నారని ఈటల ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించారని ఆయన ఆరోపించారు. ప్రస్తుత పర



కోనాపూర్‌లో అకాల వర్షం.. రైతులకు తీవ్ర నష్టం!

- తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి.
- నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి.
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి...

మెదక్ నవంబర్ 26 (ప్రజా స్వరం)

రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాలు, కల్లాల్లో ఆరబోసిన ధాన్యం పూర్తిగా తడిసి ముద్దవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం. పద్మా దేవేందర్ రెడ్డి వెంటనే కోనాపూర్ గ్రామానికి చేరుకుని వర్షం కారణంగా దెబ్బతిన్న ధాన్యాన్ని పరిశీలించారు. నష్టపోయిన రైతులతో మాట్లాడి వారి సమస్యలను, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ నగేష్ గారితో పాటు సంబంధిత జిల్లా అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కోనాపూర్ రైతులకు జరిగిన నష్టాన్ని వివరించారు. అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఇప్పటికే పెట్టుబడులు పెట్టి పంట చేతికొచ్చే సమయంలో నష్టపోయిన రైతులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి బాధిత రైతులకు న్యాయం చేయాలని పద్మా దేవేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నగేష్ సానుకూలంగా స్పందించి రైతుల సమస్యలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు పేర్కొన్నారు. వీరి వెంట మాజీ మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్, మండల నాయకులు ఉమా మహేశ్వర్ స్థానికులు రైతులు ఉన్నారు.



మాదిగ అయ్యప్ప స్వాములకు మాదిగ హక్కుల దండోరా సంఘీభావం

- ఎంహెచ్డీ గజ్వేల్ నియోజకవర్గ నాయకుడు నల్ల నరేందర్

ములుగు నవంబర్ 26 (ప్రజాస్వరం):-

అయ్యప్ప మాలధారణలో ఉన్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన స్వాములు కుల వివక్షకు గురైన నేపథ్యంలో బాధిత స్వాములను మాదిగ హక్కుల దండోరా గజ్వేల్ నియోజకవర్గ నాయకుడు నల్ల నరేందర్ పరామర్శించారు. ఈ సందర్భంగా స్వాములతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నల్ల నరేందర్ మాట్లాడుతూ.. అయ్యప్ప మాలధారణ చేసిన ప్రతి భక్తుడిని సమానంగా చూడాలని, అయ్యప్ప దీక్షలో కులమతాలకు తావులేదని అన్నారు. భక్తి మార్గంలో అందరూ సమానమేనని, దేవుని సన్నిధిలో కుల వివక్షకు చోటు ఉండకూడదని పేర్కొన్నారు.మాలధారణలో ఉన్న స్వాముల పట్ల కుల వివక్ష చూపడం బాధాకరమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సమాజంలో సమానత్వం, సోదరభావం పెంపొందించాలని కోరారు. కుల వివక్షకు గురైన మాదిగ అయ్యప్ప




సిద్దిపేట జిల్లాలో 424 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం సేకరణ
- సన్నధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్
- FAQ నిబంధనల ప్రకారం కనీస మద్దతు ధరకు కొనుగోళ్లు.. అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్

సిద్దిపేట, ప్రజా స్వరం :

సిద్దిపేట జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2026-27కు సంబంధించి మొత్తం 424 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుంచి ధాన్యం సేకరణ చేపడుతున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రభుత్వ నిబంధనలు మరియు FAQ ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, పరికరాలు, ఇతర సౌకర్యాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యాన్ని ఎలాంటి జాప్యం లేకుండా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టామని వివరించారు.

ధాన్యం సేకరణకు సరిపడా గన్నీ సంచులను అందుబాటులో ఉంచడంతో పాటు, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులు, గోదాములకు తరలించేందుకు అవసరమైన లారీలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల నుంచి కేటాయించిన మిల్లులు, గోదాములకు ధాన్యం రవాణా చేసిన అనంతరం అక్కడ కూడా ఎలాంటి జాప్యం లేకుండా దిగుమతి చేసుకునేలా సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.



కోనాపూర్‌లో అర్ధరాత్రి వర్ష బీభత్సం

- రైతులకు కన్నీళ్లే మిగిల్చిన ప్రకృతి
- కోత కోసి ఆరబోసిన ధాన్యం వర్షా ర్పణం
- 50 ట్రాక్టర్ల ధాన్యంలో 20 నుంచి 30 ట్రాక్టర్ల వడ్లు వరదపాలు.. 30 మంది రైతులకు తీవ్ర నష్టం
- బాధిత రైతులను పరామర్శించిన పద్మాదేవేందర్ రెడ్డి

నార్సింగి రామాయంపేట (ప్రజా స్వరం)
నవంబర్ 26

రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో బుధవారం అర్ధరాత్రి కురిసిన భారీ అకాల వర్షం అన్నదాతలను కోలుకోలేని దెబ్బతీసింది. ఆరుగాలం శ్రమించి, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పండించిన పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి ప్రకోపానికి రైతుల ఆశలు ఆవిరయ్యాయి.గ్రామంలోని కోనాపూర్ బండపై సుమారు 30 మంది రైతులు కోత కోసిన ధాన్యాన్ని ఆరబోసి ఉంచగా, అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి వరద నీరు ఒక్కసారిగా పోటెత్తింది. దీంతో అక్కడ ఉన్న సుమారు 50 ట్రాక్టర్ల ధాన్యంలో 20 నుంచి 30 ట్రాక్టర్ల వడ్లు బండపై నుంచి కిందకు కొట్టుకుపోయి మట్టిలో కలిసిపోయాయి. మిగిలిన ధాన్యం సైతం పూర్తిగా తడిసి ముద్దయింది.

అప్పులు చేసి పంట పండిస్తే.. కళ్లముందే కొట్టుకుపోయింది!

రైతులు నెలల తరబడి పొలాల్లో కష్టపడుతూ, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చుల కోసం అప్పులు చేసి పంటను సాగు చేశారు. పంట కోతకు వచ్చిందని, ధాన్యం అమ్మి అప్పులు తీర్చి కుటుంబ అవసరాలు తీర్చుకోవచ్చని ఆశపడ్డారు. అయితే అర్ధరాత్రి కురిసిన భారీ వర్షం వారి ఆశలపై నీళ్లు చల్లింది. కళ్లముందే ధాన్యం వరదలో కొట్టుకుపోతుంటే ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో రైతులు కన్నీరుమున్నీరయ్యారు. కొట్టుకుపోయిన ధాన్యం కోసం బండ కింద వెతుకుతున్నా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టిన పెట్టుబడి తిరిగి వచ్చే పరిస్థితి లేకపోగా, చేతికొచ్చిన పంట కూడా దక్కకపోవడంతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలో తెలియడం లేదని వాపోయారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి తమను ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు.

బాధిత రైతులను పరామర్శించిన పద్మాదేవేందర్ రెడ్డి

రైతులకు జరిగిన నష్టం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి గురువారం కోనాపూర్ గ్రామాన్ని సందర్శించి బాధిత రైతులను పరామర్శించారు. వరదకు కొట్టుకుపోయిన ధాన్యాన్ని పరిశీలించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట ప్రకృతి వైపరీత్యంతో నష్టపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత రైతులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జరిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో అంచనా వేయాలని, నష్టపోయిన ప్రతి రైతుకు తగిన పరిహారం అందించాలని కోరారు.అనంతరం ఆర్డీఓ, తహసీల్దార్‌లకు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. రైతులకు జరిగిన నష్టాన్ని వెంటనే నమోదు చేసి, పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఇబ్బందుల్లో ఉన్న సమయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణ సహాయం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బిక్షపతి, మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, శంకరంపేట పార్టీ అధ్యక్షుడు పట్లోరి రాజు, రామాయంపేట యూత్ మండల అధ్యక్షుడు రాగి ఉమామహేశ్వర్, కోనాపూర్ మాజీ సర్పంచ్ ఇమ్మాయిల్, సంజీవ్, వెంకట్ రెడ్డి, సుశీల్, రవి తదితరులు పాల్గొన్నారు.















వర్గల్‌లో రూ.1,500 కోట్లతో 'వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్' ప్లాంట్

- తొలి దశ యూనిట్‌కు మంత్రి శ్రీధర్ బాబు భూమి పూజ
- వేయి మందికి కొత్తగా ఉపాధి... 2027 నాటికి 11 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం
- విదేశాలకు ఎగుమతి కానున్న 'మేడ్ ఇన్ తెలంగాణ' ఫ్రీజ్-డ్రైడ్ ఇన్‌స్టంట్ కాఫీ

వర్గల్ నవంబర్ 26 (ప్రజాస్వరం):-

ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు హబ్‌గా ఎదుగుతున్న తెలంగాణలో కార్యకలాపాలను విస్తరించేందుకు 'వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్' ముందుకొచ్చింది. సిద్దిపేట జిల్లా వర్గల్‌లోని తెలంగాణ స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ లో సుమారు రూ.1,500 కోట్లతో రెండు దశల్లో 'ఫ్రీజ్ డ్రైడ్ ఇన్‌స్టంట్ కాఫీ' ప్లాంట్‌ను నిర్మించనుంది. ఏటా 5,500 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో తొలి దశలో ఏర్పాటు చేయబోయే యూనిట్ కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ డెస్టినేషన్'గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందన్నారు. కొత్త పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న సంస్థల విస్తరణకు ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ముఖ్యంగా... ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పరిశ్రమల ఏర్పాటును ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. దక్షిణాసియాలోనే మొట్టమొదటిసారిగా అత్యంత అధునాతనమైన 'రోటో టెక్నాలజీ'ని ఈ ప్లాంట్ లో వినియోగిస్తున్నారన్నారు. కొత్తగా వేయి మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభించనుందన్నారు.



అత్యాధునిక ఫ్రీజ్ డ్రైడ్ కాఫీ తయారీ సాంకేతికతలో స్థానిక యువత, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తారన్నారు. 2027 చివరి నాటికి ఈ ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యం 11 వేల మెట్రిక్ టన్నులకు చేరుకుంటుందన్నారు. యూరప్, ఆగ్నేయాసియా, ఆస్ట్రేలియా, అమెరికా, రష్యా, సీఐఎస్ తదితర దేశాలకు 'మేడ్ ఇన్ తెలంగాణ' ఫ్రీజ్ డ్రైడ్ ఇన్‌స్టంట్ కాఫీ ఎగుమతి అవుతుందన్నారు. పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూలమైన తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని, ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకరిస్తామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ చైర్మన్, ఎండీ తాటి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలి...

- 18 మంది విద్యార్థులను జిల్లా స్థాయి ఫైనల్ కు ఎంపిక...
- క్విజ్ పోటీలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ నవంబర్ 26 (ప్రజా స్వరం)

మెదక్ పట్టణంలోని గురుకుల జూనియర్ కళాశాలలో నిర్వహించిన మండల క్విజ్ కాంపిటీషన్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, సృజనాత్మకతను వెలికితీసేందుకు విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా నిర్వహిస్తున్న క్విజ్ పోటీలను జిల్లా కలెక్టర్ పరిశీలించి, విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను తెలుసుకున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కేజీబీవీ లలో సెమీఫైనల్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 63 మంది విద్యార్థులు 21 మండలాల నుండి పాల్గొన్నారని వివరించారు. విజేతలుగా నిలిచిన 18 మంది విద్యార్థులను జిల్లా స్థాయి ఫైనల్ కు ఎంపిక చేయడం జరిగిందన్నారు. డిసెంబర్ రెండో తారీఖు నాడు మెదక్ కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగే ఫైనల్ పోటీలో మీరు పాల్గొంటారని చెప్పారు. విద్యార్థుల్లో విజ్ఞానం, ఆలోచనా శక్తి, సమయస్ఫూర్తి, పోటీతత్వాన్ని పెంపొందించేలా క్విజ్ పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.

విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు జనరల్ నాలెడ్జ్, విజ్ఞాన శాస్త్రం, చరిత్ర, సమకాలీన అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, సి యం ఓ సుదర్శనామూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.








కాళ్ల కల్ మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణానికి భూమి పూజ...

ప్రజాస్వరం, మనోహరాబాద్ :

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్ల కల్ గ్రామం లో శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిమానికి యాదవ సంఘం ఆధ్వర్యంలో గురువారం

భూమి పూజ నిర్వహించారు. పండితులతో ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఆయా పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.







బాలుడి కడుపులో గర్భాశయం

- **వైద్యులను విస్మయపరిచిన అరుదైన కేసు!**
- **వికారాబాద్ జిల్లాలో వెలుగుచూసిన అరుదైన వైద్య సమస్య**
- **17 ఏళ్ల బాలుడికి కడుపునొప్పి, వృషణ సంచిలో వాపు**
- **పరిగిలోని ప్రైవేటు ఆసుపత్రిని ఆశ్రయించిన బాలుడు**
- **గతంలో వృషణం కిందకు దిగక శస్త్రచికిత్స**
- **అప్పట్లో గుర్తించని అంతర్గత అవయవాల సమస్య**
- **మరోసారి శస్త్రచికిత్స చేయగా బయటపడిన అసాధారణ పరిస్థితి**

హైదరాబాద్, (ప్రజాస్వరం):

వైద్యరంగంలో అత్యంత అరుదుగా కనిపించే ఓ అసాధారణ కేసు వికారాబాద్ జిల్లాలో వెలుగు చూసింది. పురుషుడి శారీరక లక్షణాలున్న 17 ఏళ్ల బాలుడి శరీరంలో గర్భాశయం వంటి స్త్రీ పునరుత్పత్తి అవయవం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. పరిగిలోని ఛత్రజీ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు శస్త్రచికిత్స నిర్వహించి ఈ సమస్యను గుర్తించడంతోపాటు విజయవంతంగా చికిత్స అందించారు. ప్రస్తుతం బాలుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, కోలుకుంటున్నాడని వైద్యులు తెలిపారు.

పరిగి మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్‌కు చెందిన బాలుడు కడుపునొప్పి, కుడివైపు వృషణ సంచిలో వాపుతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చాడు. గతంలో పదేళ్ల వయసులో వృషణం కిందకు దిగకపోవడం (అన్‌డిసెండెడ్ టెస్టిస్) అనే సమస్యతో శస్త్రచికిత్స చేయించుకున్నాడు. అయితే, ఆ సమయంలో వృషణం గుర్తించలేక పోయారు. ప్రస్తుతం మరోసారి ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో కుటుంబ సభ్యులు బాలుడిని ఆసుపత్రికి తీసుకువచ్చారు.

శస్త్రచికిత్సలో బయటపడిన అరుదైన సమస్య


బాలుడి పరిస్థితిని పరిశీలించిన వైద్యులు మరింత లోతుగా పరీక్షలు నిర్వహించారు. అనంతరం శస్త్రచికిత్స ద్వారా పరిశీలించగా.. పురుషుడి శరీరంలో సాధారణంగా ఉండకూడని గర్భాశయం వంటి స్త్రీ పునరుత్పత్తి అవయవం ఉన్నట్లు గుర్తించారు. ఈ పరిణామం వైద్యులను ఆశ్చర్యానికి గురిచేసింది. సాధారణంగా పురుషుడి శారీరక లక్షణాలు ఉన్నప్పటికీ, శరీరం లోపల స్త్రీ పునరుత్పత్తి అవయవాలు ఉండటం అత్యంత అరుదైన పరిస్థితి.

పీమ్‌డీఎస్ సమస్యగా అనుమానం

వైద్యులు ఈ పరిస్థితిని 'పెర్సిస్టెంట్ ముల్లేరియన్ డక్ట్ సిండ్రోమ్' (పీమ్‌డీఎస్) అనే అరుదైన జన్యుపరమైన సమస్యగా అనుమానిస్తున్నారు. ఈ సమస్య ఉన్నవారిలో పురుషుల బాహ్య శారీరక లక్షణాలు కనిపించినప్పటికీ, శరీరం లోపల గర్భాశయం వంటి స్త్రీ పునరుత్పత్తి అవయవాలు ఉండే అవకాశం ఉంటుంది. జన్యుపరమైన కారణాలతో ఈ అసాధారణ పరిస్థితి ఏర్పడుతుందని వైద్యులు భావిస్తున్నారు.

విజయవంతంగా శస్త్రచికిత్స

బాలుడి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వైద్యులు ఎంతో జాగ్రత్తగా శస్త్రచికిత్స నిర్వహించారు. అవసరమైన చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం బాలుడి ఆరోగ్యం నిలకడగా ఉందని, క్రమంగా కోలుకుంటున్నాడని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. అత్యంత అరుదైన ఈ వైద్య పరిస్థితిని గుర్తించి చికిత్స అందించడం స్థానికంగా చర్చనీయాంశమైంది.



శాస్త్రీయ ఆలోచనలతోనే సమాజ ప్రగతి సాధ్యం: దరిపల్లి చంద్రం

- **మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలి.. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలి**
- **జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు**

సిద్దిపేట, ప్రజాస్వరం :

సైన్స్ అనేది మానవ అభివృద్ధికి పునాది అని, శాస్త్రీయ ఆలోచనలు, పరిశోధనలు సమాజ ప్రగతికి ఎంతో దోహదపడతాయని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి ఆధునిక సమాజ నిర్మాణంలో విజ్ఞానశాస్త్రం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

విద్యార్థులు చిన్నప్పటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ ప్రతి విషయాన్ని తార్కికంగా ఆలోచించే అలవాటు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రశ్నించే తత్వం, పరిశోధనా ఆసక్తి, నూతన ఆలోచనలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.

గ్రంథాలయాలు విజ్ఞాన వికాసానికి కేంద్రాలుగా నిలుస్తాయని, పుస్తక పఠనం ద్వారా విద్యార్థుల్లో జ్ఞానాన్ని, పరిశోధనా ఆసక్తిని పెంపొందించేందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ తరఫున కృషి చేస్తామని వెల్లడించారు.

ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు, విజ్ఞాన ప్రియులందరికీ జాతీయ సైన్స్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502036. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502036,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2007/18184, CELL : 8008609999